నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం, 1 డిసెంబర్, 2023
FRIDAY, DECEMBER 1, 2023 | VIKARABAD | పేజీలు : 8 PAGES



వికారాబాద్‌లో సెల్ఫీ దిగుతున్న ఓటర్లు



ధారూరు : మైలార్ గ్రామంలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు







ఓటేసి సిరా గుర్తును చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, కాలె యాదయ్య

# భవితవ్యం.. నిక్షిప్తం..

**జిల్లాలోని** అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎప్పటిలాగే పట్టణాల్లోని ఓటర్లు ఓటేసేందుకు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఓటింగ్ మందకొడిగా సాగింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. పలుచోట్ల గంటల తరబడి క్యూలో నిల్చొని ఓటేశారు. హైదరాబాద్‌లో నివాసముంటున్నవారు సొంత గ్రామాల బాట పట్టడంతో ప్రధాన రహదారులన్నీ రద్దీగా దర్శనమిచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు, ఇతర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించారు. జిల్లాలో మొత్తం 76.47 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా కొడంగల్‌లో 80.90 శాతం పోలింగ్ నమోదుకాగా, అత్యల్పంగా తాండూరులో 73.01 శాతం పోలింగ్ నమోదైంది.

-వికారాబాద్, నవంబర్ 30(నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..

- పోలింగ్ ప్రశాంతం
- జిల్లాలో నమోదైన పోలింగ్ శాతం 76.47
- ఓటింగ్ కోసం పోటెత్తిన గ్రామీణులు
- క్యూలో బారులు తీరిన ఓటర్లు
- కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంల తరలింపు
- ఓటు వేసిన అభ్యర్థులు, ప్రముఖులు



ఓటేసి సిరా గుర్తును చూపిస్తున్న యువతి



మొదటిసారి ఓటు వేసిన యువతి..